## నిర్మల్ పోలీస్ క్యాంపు కార్యాలయంలో మిన్నంటిన హోలీ సంబరాలు




# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 04 మార్చి , 2026 | పేజీలు :04


# ఆగిపోయిన మినీ స్టేడియం నిర్మాణం

- అనేక సంవత్సరాలుగా నిరుపయోగం
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా?
- క్రీడాకారులకు అందని ప్రోత్సాహం




**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణంలోని గత పది హేను సంవత్సరాల క్రితం రెండు కోట్ల పది లక్షల రూపాయల అంచన వ్యయంతో గ్రీన్ పిల్డ్ మిని స్టేడియం నిర్మాణం ప్రారంభించగా ప్రభుత్వం నుండి సరియైన నిధులు మంజూరు,కాకపోవడంతో సదరు గుత్తేదారు అసంపూర్తిగా వదిలేశారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు స్టేడియంను పట్టించుకోక పోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది డ్రగ్స్ ,గంజాయి మద్యం పార్టీలతో పాటు ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఆనవాలు కనిపిస్తున్నాయి. టెన్నిస్, చెస్,బ్యాట్మింటన్ ,షటిల్ ,లాంటి యాభై రకాల క్రీడలలో క్రీడాకారులకు శిక్షణ అందించే లక్ష్యంతో మినీ క్రీడ ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆనాడు ప్రభుత్వం ప్రకటించింది. కానీ నిర్మాణం ఆదిలోనే ఆగిపోవడంతో అనేక నిరుపేద క్రీడాకారుల కలనెరవెరలేదు. దాంతో అనేక మందికి క్రీడల పట్ల ఆసక్తి ఉన్నప్పటికి సరియైన ప్రోత్సహం మరియు సౌకర్యాలు లేకపోవడంతో క్రీడల వైపు చూసే పరిస్థితి లేదు. ప్రభుత్వ విద్యాలయంలో క్రీడా ప్రోత్సాహం కరువు కావడంతో సాంకేతిక పరిజ్ఞానం పేరా అంతర్జాలానికి అతుక్కపోవడంతో క్రీడలు అంటే భవిష్యత్ తరాలకు వీడియో గేమ్ లే అనే దుస్థితి దాపురించింది

**అసంపూర్తి నిర్మాణం పూర్తీ చెయ్యాలి:** అసంపూర్తిగా ఉన్న మినీ స్టేడియం కు అదనంగా ప్రస్తుత ఇంజనీరింగ్ అంచనా మేరకు మరిన్ని నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేసి క్రీడాకారులకు స్టేడియం ను అందుబాటులోకి తేవాలి. క్రీడలకు సంబంధించిన సామాగ్రిని సమకూర్చి ప్రత్యేక పి ఈ టి లను నియమించి క్రీడ అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా..?** మినీ స్టేడియం నిర్మాణం ఆది దశ లోనే ఆగిపోవడంతో అక్కడ డ్రగ్స్, గంజాయి వంటి కార్యకలాపాలకు అడ్డగా మారింది. నిర్మానుష్య ప్రదేశం కావడంతో అక్కడికి ఆకతాయిలు వెళ్లి విచ్చలవిడిగా అడ్రస్ గంజాయి పీల్చుతూ ఎంజాయ్ చేస్తూ దాన్ని అడ్డాగా ఏర్పరుచుకున్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి మినీ స్టేడియం పనులు పూర్తి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**ప్రభుత్వం తక్షణం స్పందించాలి – సామల సతీష్,బిజెపి నాయకులు:** ప్రభుత్వం పట్టణ కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం కు ప్రత్యేక నిధులు కేటాయించి త్వరితగతిన పనులు చేయాలని, విద్యార్థులకు క్రీడలు కనీస హక్కుగా పరిగణించి స్టేడియం నిర్మాణం పూర్తి చేసి మరింత అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

## పేదల ఆసరా ..పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి



వైద్య సేవలలో దూసుకుపోతున్న ప్రభుత్వ ఆసుపత్రి

కలెక్టర్, ఎమ్మెల్యే చొరవతో పేదలకు వైద్య సేవలు

వివరాలు మెయిన్‌లో...

## ఫైర్ స్టేషన్ భవనానికి మోక్షమెప్పుడు?



వివరాలు మెయిన్‌లో...

## 'మంగి'లో మారని రాత.. తీరని అడవి పల్లె కష్టాలు

నక్సల్ ముద్ర పోయినా చేరని అభివృద్ధి

నిధులు వస్తున్నా వసతులు శూన్యం

వైద్యం అందక ఇబ్బందులు

రోడ్లు లేక అగచాట్లు..



వివరాలు మెయిన్‌లో...

## కొండ గట్టులో 38వ గిరిప్రదక్షిణ

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో ప్రతినెల పౌర్ణమి నాడు గిరి ప్రదక్షిణ నిర్వహించడం ఆనవాయితీ.మంగళ వారం 38 వ గిరిప్రదక్షిణ సురేష్ ఆత్మ రామ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. చంద్రగ్రహణం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఉదయం 6 గంటలకే కొండగట్టు కు చేరుకొని గిరి ప్రదక్షిణలో పాల్గొని,తమ ఇష్ట దైవమైన ఆంజనేయ స్వామినిదర్శించుకున్నారు.ఈ గిరి ప్రదక్షిణలో మల్యాల తహసిల్దార్ వసంత భక్తులకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శ



**ప్రజాపక్షం/రాయికల్:** అల్లీపూర్ గ్రామంలో మంగళవారం. గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వినయ్ కుమార్ కుటుంబాన్ని, అలాగే దోసరపు జనార్ధన్ కుటుంబాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ మెంబెర్ అనుమల్ల రాజ్ కుమార్, 13వ వార్డ్ మెంబెర్ వనిత, ఎంబారి రమేష్, అత్తినేని గంగారెడ్డి,మోర శివ,వినోద్, పోతు శ్రీను,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్చక సమాఖ్య రాష్ట్ర కన్వీనర్‌గా మహేంద్ర చార్య

**ప్రజాపక్షం/పెగడపల్లి :** దూప దీప నైవేద్య అర్చక సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ గా మండలం లోని బతికేపల్లి గ్రామానికి చెందిన అర్చకులు నాగరాజు మహేంద్ర చార్య ను ఎన్నుకున్నట్లు అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, దూప దీప నైవేద్య అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ స్వామి తెలిపారు.ఈ మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన అర్చకుల సమావేశంలో సుమారు మూడు వందల మంది అర్చకులు సమావేశంలో పాల్గొనగా రాష్ట్ర కన్వీనర్ గా మహేంద్ర చార్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేంద్ర చార్య మాట్లాడుతూ నా మీద నమ్మకంతో రాష్ట్ర కన్వీనర్ గా నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ అర్చక ఐక్యతకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చక సంక్షేమ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణ స్వామి, కొండగట్టు ఆలయ పూర్వ అర్చకులు మారుతి స్వామి పాల్గొన్నారు.

# హోలీ పండుగ మన జీవితాల్లో ఆనందం, స్నేహం, ఐక్యతకు ప్రతీక







**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సోమవారం రాత్రి కాముని దహనం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన కాముని దహన కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు, యువకులు కలిసి కాముని ప్రతిమకు నిప్పు అంటించారు. చెడు పై మంచి విజయం సాధించిన సందర్భంగా ఈ కాముని దహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అర్చకులు రవీందర్ శర్మ తెలిపారు.

**ఇబ్రహీంపట్నం :**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో హోలీ పండుగను మంగళవారం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నలు, పెద్దలు రంగులు చల్లుకుంటూ ఆనందంగా పాల్గొన్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, యువత డీజే సంగీతానికి నృత్యాలు చేశారు. గ్రామస్తులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ హోలీ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

**జగిత్యాల రూరల్ :** వసంత ఋతువు ఆగమనాన్ని సూచించే రంగుల పండుగ హోలీ, చెడుపై మంచి విజయానికి ప్రతీకగా నిలుస్తుందని భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానం కలిగినది హోలీ పండుగ. జగిత్యాల మండలంలో ప్రతి గ్రామ గ్రామ హోలీ వేడుకలు ఎంతో సంతోషంగా అంబరాన్ని అంటేలా హోలీ సంబరాలు.మండల ప్రజలు గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గాలు, గ్రామ అధికారులు, కుల సంఘాలు, యూత్ సభ్యులు, గ్రామ యువకులు, వృద్ధులు, మహిళలు, పిల్లలు అందరు కలిసి మమేకం అయి అందరు ఒకే కుటుంబంలా కలసి రంగుల పండుగను ఘనంగా జరుపుకున్నారు.చిన్న పెద్ద అనే వ్యత్యాసం లేకుండా అందరు హోలీ పండుగను జరుపుకున్నారు. పండుగను ఆనందంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించి రసాయన రంగులను ఉపయోగించకుండా సహజ వనరులతో తయారు చేసిన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను జరుపుకున్నారు. హోలీ పండుగను కుల, మత భేదాలకు అతీతంగా జరుపుకొని భారతదేశ ఐక్యతను ప్రపంచానికి చాటుదామని పలువురు పిలుపునిచ్చారు. రంగుల పండుగ మన జీవితాల్లో ఆనందం, స్నేహం, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

**రాయికల్ :** రాయికల్ పట్టణంలో మంగళవారం హోలీ వేడుకలను రాయికల్ ప్రెస్ క్లబ్ జె ఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు, యువజన సంఘాల సభ్యులతో కలిసి రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా రాయికల్ పురపాలిక చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ హోలీ పండుగ సోదరభావం, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రజలు సంతోషంగా, శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు.పట్టణంలోని యువత, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు. సంగీతం, నృత్యాలతో కార్యక్రమం సందడిగా సాగింది..ఇట్టి సందర్భంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం కలివచ్చే పలువురు సహకారం అభినందనీయం అధ్యక్షులు చింతకుంట సాయికుమార్. అన్నారుఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య,కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు సింగనీ శ్యామ్ సుందర్,యచమనేని కిరణ్ రావు,,మాజీ అధ్యక్షులు వాసరి రవి మాజీ కోశాధికారి మచ్చ శేఖర్ సాంస్కృతిక కార్యదర్శి ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,సభ్యులు గుర్రాల వేణు,బొంగిని శ్రీనివాస్, నాగమల్ల శ్రీకర్,వాసం లింబాద్రి,అను పురం లింబాద్రి ,కళ్లెం శ్రీనివాస్, ఇమ్మడి విజయ్ కుమార్,గంగాధరి సురేష్, తిగుళ్ళ



గోపి,మాణిక్యం గంగాధర్,నరేష్, గంట్యల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

**మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండల వ్యాప్తంగా మంగళవారం హోలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.చిన్నా,పెద్దా,యువతి,యువకులు అందరూ కలిసి ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

**మల్లాపూర్ :** మండల వ్యాప్తంగా మంగళవారం హోలీ సంబరాలు మిన్నంటాయి.చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు రంగులను చల్లుకొని హోలీ సంబరాలు జరుపుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ వేడుకల్లో బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్, సర్పంచులు తోట శ్రీనివాస్ చిట్యాల లక్ష్మ ణ్, ఏలేటి వెంకట్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు సంబరాలలో పాల్గొన్నారు.

**గొల్లపల్లి :** రంగుల పండుగ హోలీ సందర్భంగా జగిత్యాల జిల్లా మండల కేంద్రం తోపాటు ఆయా గ్రామాలలో మంగళవారం హోలీ పండుగను గ్రామ యువకులు చిన్నపిల్లలు ఉత్సాహంగా జరుపుకున్నారు .కులం ,మతం తారతమ్యాలు లేకుండా స్నేహ బంధాన్ని పెంచే ఈ హోలీ రంగుల హరివిల్లు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ,కుటుంబ భారాలను మరిచి పోయి స్నేహాన్ని స్నేహితులను గుర్తు చేసుకుంటూ అందరితో మమేకమై జరుపుకునేదే ఈ హోలీ .సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతిలో మండలంలోని గ్రామాల్లో మహిళలు అత్యంత ఉత్సవంగా గల్లీల మొత్తం హోలీ సంబరాలు జరుపుకున్నారు .తెల్లవారు జాము నుంచే యువత ,చిన్నారులు రంగులతో వీధుల్లో సందడి చేశారు.ప్రధాన వీధులు కాలనీలు రంగుల మయం అయ్యాయి .చిన్నపిల్లలు పిచికారీలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందం పంచుకున్నారు .మహిళలు గుంపులుగా చేరి పిల్లలతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు . ఎక్కడ చూసినా ఆనందం ఐక్యత స్నేహభావం వెల్లి విరిసింది .కొంతమంది సాంప్రదాయ పద్ధతిలోసహజ రంగులతో హోలీ జరుపుకున్నారు .యువత మహిళలు చిన్నపిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత రంగుల మయం చేశారు .చిన్నారులు గులాల్ రంగులతో ఆడి పాడుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు .పాటలు నృత్యాలతో గ్రామాలన్నీ పండుగ వాతావరణం అలుముకుంది .హోలీ పండుగ సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

**రాజన్న సిరిసిల్ల :** హోలీ పండగ కేవలం రంగుల పండగ మాత్రమే కాదని మనుషుల మధ్య మానవత్వాన్ని ప్రేమ అనురాగాన్ని ఆప్యాయతలు ఐకమత్యాన్ని పెంపొందించే సాంస్కృతిక వేడుక అని సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి అన్నారు. మంగళవారం హోలీ వేడుకలను పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పరస్పరం ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో సంతోషంగా పర్యావరణానికి అనుకూలమైన రంగులను వాడుతూ ఈ హోలీ పండుగ సంతోషంగా నిర్వహించుకోవాలని కోరారు.

**కెరమెరి:**మండలంలో మంగళవారం హోలీ వేడుకలను ప్రజలు అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంతో పాటు గోయగాం, సుర్ధపూర్, స్వాంగ్వి, కేళి, కొఠారి, పట్నాపూర్ గ్రామాల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ రంగుల వేడుకలు ఆయా గ్రామాల్లో సందడిని



నింపాయి. గ్రామాల్లోని వాడల్లో మహిళలు సామూహికంగా నృత్యాలు చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. పలు గ్రామాల్లో మహిళలు ఆడిన సాంప్రదాయ ఆటలు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సోదరభావంతో జరుపుకున్న ఈ వేడుకల్లో మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉల్లాసంగా గడిపారు.

**దిలావర్‌పూర్ :**దిలావర్‌పూర్ మండలంలోని న్యూలోలం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి.పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది గ్రామస్థులు సహజ రంగులతో వేడుకలు నిర్వహించుకోవడం విశేషం.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీలత సాయన్న మాట్లాడుతూ,కెమికల్ రంగుల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.రసాయనిక రంగులతో చర్మవ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని,అందుకే ప్రతి ఒక్కరూ సహజ రంగులతోనే హోలీ జరుపుకోవాలని ఆమె సూచించారు.ఈ విధానం వల్ల అటు ఆరోగ్యం,ఇటు పర్యావరణం రెండూ సురక్షితంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు.అనంతరం గ్రామస్థులు ఒకరిపై ఒకరు సహజ రంగులు చల్లుకుంటూ,ఆనందోత్సాహాల మధ్య ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ వేడుకల్లో పంచాయతీ ఉప సర్పంచ్ బండారు ముత్యం,వార్డు సభ్యులు,హుస్సేన్,గోదావరి,మంద మల్లేష్,గంగరాజు,చిన్నయ్య,రమేష్,నవీన్,గంగన్న,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నిర్మల్ టౌన్ :**నిర్మల్ పట్టణంలోని పలు వార్డుల్లో హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి.మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి కౌన్సిలర్లతో కలిసి వార్డుల్లో పర్యటించి ప్రజలతో కలిసి రంగులు పూసుకుని వేడుకల్లో పాల్గొన్నారు.ముందుగా 30వ వార్డులో నిర్వహించిన హోలీ సంబరాల్లో పాల్గొన్న వైస్ చైర్మన్,స్థానిక ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,కత్తి నరేందర్,ఎస్పీ రాజు,గోపు గోపి తదితరులు పాల్గొని పండుగ ఉత్సాహాన్ని నింపారు..పరస్పరం రంగులు పూసుకుంటూ,ఆప్యాయతలను పంచుకుంటూ హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ..హోలీ పండుగ ప్రజలందరి మధ్య సోదరభావాన్ని,స్నేహాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు.




## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. అంతకుముందు యజ్ఞ అర్చకులు చక్రపాణి అగమ నర్సింహామూర్తి చార్యులు స్వామివారి ములవిరార్ కు పంచామృత లతో అభిషేకం చేసి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథయాత్ర కోసం రథబలి హరణం చేసి వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మలను ప్రత్యేక రథములో ప్రతిష్టించి వేద మంత్రోచ్చారణల మధ్య గ్రామ ప్రధాన వీధుల గుండా స్వామి వారి రథయాత్ర సాగింది. నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో స్వామివారి రథయాత్ర సాగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ, ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ వెలుగులు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందిస్తూ ఎన్పిడిసిఎల్ కీలక పాత్ర పోషిస్తోంది. సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు విద్యుత్ సౌకర్యం లేని 80 అంగన్వాడీ కేంద్రాలకు ఉచితంగా కనెక్షన్లు మంజూరు చేసినట్లు ఎస్ఇ ఉత్తమ్ జాడే తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ లేని కేంద్రాలను గుర్తించి ఈ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్లు, అంతర్గత వైరింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఇదంతా పూర్తిగా ఉచితమని ఆయన వివరించారు. చిన్నారుల కోసం నిర్వహించే ప్రీస్కూల్ కార్యకలాపాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య సేవలు సజావుగా సాగేందుకు విద్యుత్ ఎంతో దోహదపడుతుందని చెప్పారు.

## కోతుల బెడదకు వినూత్న పరిష్కారం

**ప్రజాపక్షం/జన్నారం:**గాంధీనగర్ కాలనీలో కోతుల బెడదను నివారించేందుకు వార్డు మెంబర్ ముడుగు ప్రవీణ్ వినూత్నంగా ఆలోచించి సత్వర పరిష్కారం చూపారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పోనకల్ మేజర్ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో గత కొంతకాలంగా కోతుల ఆగడాలు మితిమీరిపోయాయి. ఈ క్రమంలో వార్డు సభ్యుడు ప్రవీణ్ మంగళవారం ఎలుగుబంటి వేషధారణలో కాలనీలో తిరుగుతూ కోతులను భయపెట్టారు. కోతుల బెడద నుంచి ఊరట కలిగించిన వా ర్డు సభ్యుడిని కాలనీవాసులు ఈ సందర్భ ంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానికులు పాల్గొన్నారు.

## చక్రేశ్వర ఆలయ తలుపుల మూసివేత

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిర ఆలయ తలుపులను మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు మూసీ వేశారు. చంద్రగ్రహం సందర్భంగా చక్రేశ్వర శివ మందిర ఆలయాని మూసివేసినట్లు ఆలయ ఈవో రాములు, అర్చకులు గణేష్ శర్మ, శివ కుమార్ లు తెలిపారు. బుధవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం భక్తుల దర్శనార్థం ఆలయాన్ని తెరుస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## రంగుల కేళిలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ పట్టణంలోని పలు వార్డుల్లో హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి.మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి కౌన్సిలర్లతో కలిసి వార్డుల్లో పర్యటించి ప్రజలతో కలిసి రంగులు పూసుకుని వేడుకల్లో పాల్గొన్నారు.ముందుగా 30వ వార్డులో నిర్వహించిన హోలీ సంబరాల్లో పాల్గొన్న వైస్ చైర్మన్,స్థానిక ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,కత్తి నరేందర్,ఎస్పీ రాజు,గోపు గోపి తదితరులు పాల్గొని పండుగ ఉత్సాహాన్ని నింపారు.అనంతరం 40వ వార్డులో జరిగిన వేడుకలకు వారు హాజరయ్యారు.అక్కడ కౌన్సిలర్ అడప పోశెట్టితో పాటు కత్తి నరేందర్,ఎస్పీ రాజు,గోపు గోపి,పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.పరస్పరం రంగులు పూసుకుంటూ,ఆప్యాయతలను పంచుకుంటూ హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ..హోలీ పండుగ ప్రజలందరి మధ్య సోదరభావాన్ని,స్నేహాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు.

## వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




**ప్రజాపక్షం/ జన్నారం :**అడవులు, వన్యప్రాణులను రక్షించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని జన్నారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి లక్ష్మి నారాయణ తెలిపారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా మంగళవారం జన్నారం రేంజ్ సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులు, వృక్షజాల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అడవులు, వన్యప్రాణుల పాత్ర కీలకమని ఆయన వివరించారు. ఐక్యరాజ్యసమితి 2013లో ప్రకటించిన నిర్ణయం మేరకు ప్రతి ఏటా మార్చి 3న ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1973 మార్చి 3న అంతరించిపోతున్న వన్యప్రాణుల జాతుల అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందం (సిఐటిఇఎస్)పై సంతకాలు జరిగిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వేడుకలు జరుపుకుంటున్నట్లు వెల్లడించారు. 2026 సంవత్సరానికి గాను ఔషధ, సుగంధ మొక్కలు: ఆరోగ్యం, వారసత్వం, జీవనోపాధిని కాపాడటం అనే ఇతివృత్తంతో ఈ ఏడాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని లక్ష్మి నారాయణ పేర్కొన్నారు. ఔషధ మొక్కల ప్రాముఖ్యత, సంప్రదాయ వైద్యం, మానవ జీవనోపాధిలో వాటి ప్రాధాన్యతను చాటిచెప్పడమే దీని ప్రధాన లక్ష్యమని వివరించారు. అడవుల నరికివేతను తగ్గించాలని, వన్యప్రాణుల అక్రమ రవాణాను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## సన్మానం



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**మున్సిపల్ మొదటి వార్డు కౌన్సిలర్‌గా ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన ఆరేపల్లి శ్రీజ నాగేంద్రబాబు విజయం అనంతరం మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులను కలిసి అభినందించారు.ఈ సందర్భంగా టీజీ ఎండి చైర్మన్ అనిల్ ఈరవత్రి, తెలంగాణ కోఆపరేటివ్ సొసైటీ యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్‌గౌడ్ కలిసి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిలను శాలువతో సన్మానించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలు అభివృద్ధి సంకల్పం పట్ల ప్రజలు చూపిన ఆదరణకు ఇది గొప్ప ఉదాహరణ, భవిష్యత్తులో భీమ్‌గల్ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీనిచ్చారు.

## నిర్మల్‌లో హోరెత్తిన వన్యప్రాణి సంరక్షణ నినాదాలు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.స్థానిక అటవీ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు సాగిన ఈ ర్యాలీని నిర్మల్ అటవీ క్షేత్రాధికారి రామకృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు.అడవులను కాపాడుకోవాలని,వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటిచెబుతూ అటవీ సిబ్బంది చేసిన నినాదాలు పట్టణ వీధుల్లో హోరెత్తాయి.వన్యప్రాణుల మనుగడపై అవగాహన కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భైంసా ఎఫ్ఆర్ఓ రాథోడ్ రమేష్‌తో పాటు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు సంతోష్,నజీర్‌ఖాన్,రాజశేఖర్ పాల్గొన్నారు.వీరితో పాటు వివిధ విభాగాలకు చెందిన సెక్షన్ ఆఫీసర్లు,బీట్ ఆఫీసర్లు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.ప్రకృతి సమతుల్యతలో వన్యప్రాణుల పాత్రను వివరిస్తూ సిబ్బంది సాగించిన ఈ ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.

## రైతు భరోసా పంపిణీ చేయండి

**ప్రజాపక్షం/ మోర్తాడ్:**రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంపిణీ చేస్తామన్న రైతు భరోసాను పంపిణీ చేయకపోవడం ఏమిటని స్థానిక రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రైతన్నకి పెట్టుబడి సహాయం కింద సంవత్సరానికి 15000రూపాయాల రైతు భరోసా మంజూరు చేస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంవత్సరానికి 15000రూపాయాల రైతు భరోసా నిధులు రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని వారు అంటున్నారు. పంటకు 7500రూపాయాలు ఇస్తానని చెప్పి రైతులకు 7500కంటే తక్కువ ఇవ్వడం సరికాదని రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల పట్ల అన్ని విధాల ఆలోచించి తక్షణమే రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలని వారన్నారు. అలాగే రైతులను అన్నీ విధాల ఆదుకోవాలని రైతులు రాష్ట్ర సీఎం ని కోరారు.

## ఇఫ్తార్ విందులో సర్పంచ్

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :**మండల కేంద్రంలో మంగళవారం రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి స్థానిక సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. రంజాన్ పండగ ముస్లింలకు పవిత్రమైన మాసం, ఈ నెలలోనే మహ్మద్ ప్రవక్తకు కురాన్ గ్రంథం అవతరించింది. అందుకే ఈ నెలను ముస్లింలు పవిత్రంగా భావిస్తారు. ఈ నెలలో ముస్లింలు ఉపవాసాలు ఉంటారు. హిందూ ముస్లిం సోదరులకు మరింత ప్రేమాభిమానాలు పెంపొందించేందుకు స్నేహం బలపడేందుకు ఇఫ్తార్ విందులు దోహదపడుతాయన్నారు. ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జామ మజీద్ కమిటీ కార్యవర్గం మైనార్టీ సోదరులు కమ్మర్‌పల్లి వార్డు మెంబర్ పాలకవర్గం పాల్గొన్నారు.

## మంచి మనిషికి నివాళులు

**ప్రజాపక్షం/నందిపేట్ :**బీడీ కార్మికుల కోసం, బీడీ, చాటన్ వారి కోసం ఎంతో సేవ చేసిన దేశాయ్ కంపెనీ ఛైర్మన్‌కు అందరు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. బీడీ కంపెనీ మనుగడ కోసం ఎండి అయిన నీతినాబాయ్ ఇటీవలే మృతి చెందారు. ఆయనని మరిచిపోవద్దని కార్మికులు గుర్తుచేశారు. చేతినిండా పని కల్పిస్తు కార్మికులు ఆర్థికంగా ఎదుగుదల కోసం కృషి చేసిన అతనిని మరిచిపోవద్దని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమానికి నందిపేట దారులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగానందుడి డోలోత్సవం



**ప్రజాపక్షం/ధర్మపురి:** ప్రముఖ పుణ్యక్షేత్రం, జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో మంగళవారం శ్రీ యోగనంద (పాత) లక్ష్మి నృసింహస్వామి డోలోత్సవం స్థానిక బ్రహ్మపుష్కరిణిలో ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో ఏటా సాయంత్రం వేళల్లో జరిగే స్వామివారి తెప్పోత్సవం, డోలోత్సవం లలో మొదటిదైన యోగనంద స్వామి డోలోత్సవాన్ని ఆలయ అధికారులు ఈసారి ఉదయమే నిర్వహించారు. తెల్లవారు జామున ప్రదానాలయంలో అభిషేకం, ఇతరత్రా పూజలనంతరం ఉత్సవ మూర్తులను పల్లకీసేవలో మేళతాళాల మధ్య ఉదయం 6 గంటలకు బ్రహ్మ పుష్కరిణి(కోనేరు) కు తీసుకువచ్చారు.కోనేరు మధ్య భాగంలోని మండపంలోని ఊయలలో స్వామివారిని కూచోబెట్టి అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీఐపీలు, ప్రజాప్రతినిధులను మాత్రమే మండపం వరకు అనుమతించగా వారు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్,మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఐ.రామయ్య,దేవస్థానం మాజీ అధ్యక్షులు ఎస్.దినేష్ తదితరులు పాల్గొన్నారు.

**తెప్పోత్సవం రద్దు :**స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎప్పుడూ లేని విధంగా మంగళవారం నిర్వహించాల్సిన యోగనంద స్వామివారి తెప్పోత్సవం రద్దయ్యింది. సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా తెప్పోత్సవం రద్దుచేసిన అధికారులు డోలోత్సవాన్ని జరిపి కళ్యాణ మూర్తులను తిరిగి ఆలయానికి చేర్చారు.డోలోత్సవం సందర్భంగా కొనేరులోని నాలుగు వైపులా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు దూరంనుండే స్వామిని దర్శించుకున్నారు. తెప్పోత్సవం రద్దు కావడంతో నిరుత్సాహంతో తిరుగుముఖం పట్టారు.

**ఆలయాలు మూసివేత:** సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవస్థానంలోని ప్రదానాలయం తోపాటు అన్ని అనుబంధ ఆలయాలను మంగళవారం ఉదయం 9 గంటలకు ఆలయ అధికారులు మూసివేసారు.తిరిగి బుధవారం ఉదయం సంప్రోక్షణ, గ్రహణ హోమము,అభిషేకం అనంతరం యధావిధిగా భక్తులకు దర్శనాలు జరుగనున్నాయి.

## చెడుపై మంచి సాధించిన విజయమే హోలీ పండుగ

ప్రజాపక్షం/భూపాలపల్లి : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీగా రంగుల పండుగ హోలీ అని, ప్రతి ఇంటా ఆనందం, ఐకృత, స్నేహభావాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ హోలీ పండుగ మన సంస్కృతి లో విశిష్ట స్థానం కలిగిన పండుగ అని, చె డుపై మంచి విజయం సాధించిన సంకేతం గా ఈ పండుగను జరుపుకుంటామని అన్నా రు. పరస్పరం ప్రేమ, సౌహార్దంతో హోలీ పండుగను జరుపుకోవాలని సూచించారు.

## ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ ర్యాలీ



ప్రజాపక్షం/తాడ్వాయి : ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ ర్యాలీ తాడ్వాయిలో ఘనంగా జరిగింది. అటవీ రేంజ్ కార్యాలయం నుండి సమ్మక్క సారక్క ఆర్చి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ. నరేందర్ మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమిస్తేనే మానవ జాతి మనుగడ సాధ్యమని అడవులను వన్యప్రాణులను కాపాడుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యతని వర్షాలు సమృద్ధిగా కురవాలన్న అడవులను కాపాడుకోవాలని కోరారు. ఈ సంవత్సరం థీమ్ ఔషధ, సుగంధ మొక్కలు కాపాడుకోవడమని తెలిపారు. ఎండాకాలంలో అడవులను తగలబెట్టడం చేయకూడదని దానివలన ఔషధ మొక్కలు, అటవీ సంపద నాశనం అవుతుందని వాతావరణం సమతుల్యం దెబ్బతింటుందని అందుకే ప్రతీ ఒక్కరు బాధ్యతగా అడవులను పరిరక్షించుకోవాలని కోరారు.

## జిల్లాలో హోలీ వేడుకలు



ప్రజాపక్షం/భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు 12 మండలాల్లో హోలీ వేడుకలు ఆనందోత్సావాల మధ్య ఒకరికొకరు రంగులు పూసుకొని స్నేహభావంతో ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలో ఎస్పీ, కలెక్టర్ కార్యాలయంతో పాటు సింగరేణి, ఇతర కార్యాలయాలలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా కేంద్రంలో కాకతీయ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టులు ఆనందోత్సాహాల మధ్య హోలీ వేడుకలు నిర్వహించారు. అట్లాగే వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటు పలు రాజకీయ పార్టీ కార్యాలయాలలో హోలీ సందర్భాన్ని పురస్కరించుకొని డీజే పాటలతో డ్యాన్సులతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. దీంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 మండలాల్లో కుల మత ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రజలంతా జరుపుకునే ఏకైక పండుగ హోలీ పండుగ పండగ సందర్భంగా రంగులతో హోలీ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాలో ప్రశాంతంగా హోలీ వేడుకలు ముగిశాయి.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ప్రజాపక్షం/కెయు క్యాంపస్ : యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలోని ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్–III ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 7 రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా 5వ రోజు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనిట్–III ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. శ్రీదేవి సమన్వయ బాధ్యతలు చేపట్టారు.ఆరోగ్య శిబిరాన్ని సమ్మయ్యనగర్ కార్పొరేటర్ సోదా కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సమాజంలో ఆరోగ్య అవగాహన అత్యంత అవసరమని పేర్కొన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని అన్నారు. శిబిరంలో అపోలో ఆసుపత్రికి చెందిన ఫిజిషియన్ డాక్టర్ అవినాష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్ సహకారంతో పాటు సిస్టర్స్ రోగులకు అవసరమైన సూచనలు అందించారు. రక్తపోటు, షుగర్ పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ప్రాథమిక మందులు పంపిణీ చేశారు. కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు పొందారు. కాలేజ్ విద్యార్థులు స్వచ్ఛంద సేవకులుగా వ్యవహరించి శిబిరాన్ని విజయవంతం చేశారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడినట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.శ్రీదేవి తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# పోడు రైతులను ఇబ్బంది పెడితే తిరుగుబాటు తప్పదు

ప్రజాపక్షం/తాడ్వాయి: ప్రభుత్వ అండతో అటవీశాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, పట్టాలున్నా గిరిజన పోడు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంలో గిరిజన పోడు రైతులు ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్న భూముల్లో మంగళవారం అటవీశాఖ అధికారులు కందకాలు తీయడం మంచి పద్దతి కాదని హెచ్చరించారు. ప్రజాపాలనని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల పోడు భూములపై ఫారెస్ట్ అధికారులతో దౌర్జన్యం చేపించడం సిగ్గుచేటని అన్నారు. స్థానిక మంత్రికి ఇంత జరుగుతుంటే కనబడడం లేదా అని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ గిరిజన రైతులకు పోడు పట్టాలిచ్చి గిరిజన రైతులకు న్యాయం చేశారని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూములను గిరిజనుల నుండి ఫారెస్ట్ అధికారులతో లాక్కోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి సీతక్క ఇప్పుడు ఎందుకు మాట్లాడడం లేదని, ఇప్పుడు గిరిజనులు కనబడ దం లేదా అని దుయ్యబట్టారు. పోడు రైతులకు అండగా ఉంటామని గిరిజన రైతులు ఆందోళన చెందొద్దని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు.

## నాగులమ్మ ఆలయంలోఆదివాసీ పూజారుల ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/మంగపేట : మండలంలో వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో శ్రీ నాగులమ్మ జాతర మొదటి రోజున మండె మెలిగే పండగను ఆదివాసీ పూజారులు వడ్డెలు మంగళవారం తెల్లవారుజామున ఆదివాసీ సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఉదయం శ్రీ నాగులమ్మ ఆలయానికి ముందు తోరణ స్తంభాలను నిలిపి, పసుపు కుంకుమలతో అలంకరించిన గడపను ప్రతిష్టించారు. అనంతరం వేప మండలు, మామిడి మండలతో కట్టిన దండను పూజారులు వడ్డెలు ఆదివాసీ ఉపాధ్యాయ సంఘ నాయకులతో కలిసి తోరణాన్ని కట్టారు. అనంతరం గోదావరి జలాలతో శుద్ధి చేసిన శ్రీ నాగులమ్మకు చెందిన అడారాలను(కుండలు) పసుపు కుంకుమ తో అలంకరించి ధూపం వేసి ప్రత్యేక పూజలు చేసారు అనంతరం శ్రీ నాగులమ్మ అమ్మవారికి చెందిన డాలు గద్దలకు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం వాటిని డోలు వాయిద్యాల నడుమ ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ఆడించారు సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా అమ్మవారి గర్భాలయం మధ్యాహ్నం 12:30 గంటలకు మూసి తిరిగి రాత్రి 8:30 గంటలకు ఆలయ శుద్ధి అనంతరం తెరిచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఆ ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు కొండ చెంచయ్య, మద్దెల అంజయ్య, జబ్బ రవి గుండం పురుషోత్తం, చౌలం కృష్ణమూర్తి, కొమరం అశోక్, బొగ్గం సర్వేశం వాసం సారంగపాణి, గొప్ప సమ్మారావు, మల్లికార్జున రావు, కొమరం రామనాథం, కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వర్ రావు, చౌళం వెంకటేశ్వర్లు, ఇందారపు రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు



ప్రజాపక్షం/వరంగల్/గోవింద–రావుపేట: వరంగల్ జిల్లాలోని అన్ని మండలాలలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల రంగవల్లుల రద్దుకోని ఆనందంగా గడిపారు. చిన్నారులు హోలీ వేడుకల్లో సరదాగా గడిపారు. వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలంలోని కొమ్మాల లక్ష్మీ నర్సింహస్వామి జాతర హోలీ పర్వదినాన ప్రారంభం కానుండడంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రభబండ్లను తయారుచేయడంలో నిమగ్నమయ్యారు. కొమ్మాల లక్ష్మీ నర్సింహస్వామి జాతర ఐదురోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. . నర్సంపేట మండలంలోని ఆరుమండలతోపాటు గీసుగొండ, సంగెం వరంగల్ తదితర ప్రాం తాల నుండి ఎక్కువగా ప్రభబండ్లు తీసుకోని రావడంతో జ రుగుతుంది. ఇప్పటికే జాతరకు తీసుకొచ్చే ప్రభబండ్లకు రూట్ మాప్‌లను సైతం పోలీసుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

**గోవిందరావుపేటలో ఘనంగా హోలీ సంబరాలు**

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రంగుల పండుగ హోలీ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి ఉదయం నుంచే గ్రామం అంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది చిన్నారులు నుంచి పెద్దల వరకు అందరూ రంగులు చల్లి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రకృతిలో లభించిన పువ్వులతో, రంగులతో హోలీ



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : గ్రామ భారతి. ప్రకృతి జీవన వికాస వరంగల్ శాఖ వారి ఆధ్వర్యంలో రాంపూర్ వేఫున్ నేచురల్ ప్రోడక్ట్స్ ఇండస్ట్రీలో సభ్యులంతా కలిసి ప్రకృతి లభించిన పువ్వులతో రంగులతో హోలీ జరుపుకున్నారు. నేచురల్ పసుపు, ఎరుపు రంగు కోసం బీట్‌రూట్ రసం, మోదుగ పూల తో తయారు చేసిన రంగు నీళ్ళని చల్లుకుంటూ రసాయనాలతో చేసిన రంగులు వద్దు నేచురల్ రంగులే ముద్దు అన్న సందేహం ప్రజలలో కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షులు అజిత్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ రామేశ్వరరావు, దొంగరి నాగభూషణం రమేష్, సాంబయ్య, ప్రభాకర్ రావు సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు... ప్రతి ఒక్కరు రసాయనాలతో కూడిన రంగులు ప్రజలు హోలీ పర్వదినాన వాడుద్దని శరీరానికి హాని చేయని నేచురల్ ప్రాములనే వాడాలని ఈ సందర్భంగా సూచించారు.

## విద్యార్థులు సమాజంపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలి



ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : కెయు ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ సమ్మయ్యనగర్ ప్రాంతంలో విస్తృత సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజలతో అనుసంధానం పెంపొందించడం, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం బలపరచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అంజన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాజంలోని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని సూచించారు. యువత సమాజ సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహను పెంపొందిస్తాయని తెలిపారు.ఎన్ఎస్ఎస్ విభాగం అధికారిని డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ, స్థానిక ప్రజలతో చర్చలు నిర్వహించారు.

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు




ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ వడ్డేపల్లిలోని జిఎంఆర్ బృందావన్ అపార్ట్మెంట్స్ లో అపార్ట్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హోలీ వేడుకలు అంబరాన్నంటాయి. 278 ఫ్లాట్లకు చెందిన నివాసితులు లాన్ చేరి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంగు రంగుల వేదిక కింద షవర్ల కింద నీటిలో తడుస్తూ ఉత్సాహంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి స్వర్ణకుమార్, కోశాధికారి నవీన్ కుమార్, ఉపాధ్యక్షురాలు నాగ కుమారి, మమత, నాగేశ్వరరావు వందల సంఖ్యలో నివాసితులు పాల్గొన్నారు.

## స్నేహితులతో కలిసి హోలీ వేడుకలు

ప్రజాపక్షం/భూపాలపల్లి : జిల్లా కేంద్రంలో హోలీ పండుగను పురస్కరించుకొని డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ తన స్నేహితులతో కలిసి ఘనంగా హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.